# UNCLOS లోని Annex VII క్రింద సౌత్ చైనా సి పై ఏర్పడిన అర్బిట్రల్ ట్రిబ్యునల్ తీర్పు పై ప్రకటన

జులై 12, 2016

రిపబ్లిక్ అఫ్ ఫిలిప్పీన్స్ మరియు పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా లకు సంబంధించి 1982 యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ ఆన్ ది లా అఫ్ ది సి (UNCLOS) లోని Annex VII ప్రకారం ఏర్పాటు చేయబడ్డ అర్బిట్రల్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును భారత్ గమనించింది.

UNCLOS లో ప్రముఖంగా ప్రతిబింబించిన విధంగా, అంతర్జాతీయ చట్టం యొక్క సూత్రాల ఆధారంగా, అడ్డంకులు లేని వాణిజ్యాన్ని మరియు నౌకాయానం మరియు విమానయానంలో స్వేచ్ఛను భారత్ సమర్ధిస్తుంది. బెదిరింపు మరియు బలాల ఉపయోగం లేకుండా శాంతియుత మార్గాల ద్వారా తమ సమస్యలను రాజ్యాలు పరిష్కరించుకోవాలని మరియు వివాదాలను మరింత తీవ్రతరం చేసి శాంతి మరియు స్థిరతను భంగపరచే చర్యలనుండి దూరంగా వుండాలని భారత్ నమ్ముతుంది.

సౌత్ చైనా సి నుండి వెళ్తున్న సముద్ర మార్గాలు శాంతి, స్థిరత, శ్రేయస్సు మరియు అభివృద్ధి కై చాలా ముఖ్యం. UNCLOS కు సభ్య దేశంగా, సముద్రాలకు మరియు మహాసముద్రాలకు అంతర్జాతీయ చట్ట పరమైన వ్యవస్థను అందిస్తున్న UNCLOS కు అత్యంత గౌరవం చూపాలని అన్ని పక్షాలకు భారత్ పిలుపునిస్తున్నది.

న్యూ ఢిల్లీ
జులై 12, 2016